





మనం
మెదక్ | సంగారెడ్డి సిద్దిపేట
శనివారం | 18 | ఏప్రిల్ | 2026 | పేజీలు 7 | www.manamepaper.com


# ధాన్యం కొనుగోళ్లను సజావుగా నిర్వహించాలి

## అదనపు కలెక్టర్ మాధురి

జిల్లాలో రబి-యాసంగి సీజన్ ధాన్యం కొనుగోలు ప్రక్రియను ఎటువంటి ఆటంకాలు లేకుండా సజావుగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని అదనపు కలెక్టర్ (రెవెన్యూ) మాధురి అధికారులను ఆదేశించారు. శుక్రవారం కలెక్టరేట్ ఆడిటోరియంలో ఏపీఎంలు, ప్యాక్స్ సెక్రటరీలు, వ్యవసాయ అధికారులు, పీపీసీ, ఐకేపీ సెంటర్ల ఇన్‌చార్జిలు, తూనికలు కొలతల శాఖ అధికారులు, రవాణా శాఖ అధికారులు, సహకార శాఖ అధికారులు,ట్రాన్స్‌పోర్ట్ కాంట్రాక్టర్లు,ఇతర సంబంధిత శాఖల అధికారులతో కలిసి యాసంగి ధాన్యం కొనుగోలు కేంద్రాల ఏర్పాటు, నిర్వహణపై అవగాహన సదస్సు నిర్వహించారు.

సంగారెడ్డి ,ఏప్రిల్ 17, మనం న్యూస్ ప్రతినిధి : ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో 2025-26 రబీ సీజన్‌లో మొత్తం 2.20 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం మార్కెట్‌కు వచ్చే అవకాశం ఉందని అంచనా వేసినట్లు తెలిపారు. ఇందులో దొడ్డురకం ధాన్యం 2 లక్షల మెట్రిక్ టన్నులు, సన్నరకం ధాన్యం 20 వేల మెట్రిక్ టన్నులు ఉండనున్నాయని వివరించారు. రైతులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా ముందస్తు ఏర్పాట్లు పూర్తి చేయాలని సూచించారు. ప్రభుత్వం ప్రకటించిన కనీస మద్దతు ధర ప్రకారం గ్రేడ్-ఏ రకం ధాన్యానికి క్వింటాల్‌కు రూ. 2,389, కామన్ రకానికి రూ. 2,369 నిర్ణయించినట్లు తెలిపారు. సన్నరకం ధాన్యానికి క్వింటాల్‌కు రూ. 2,389,

- మిగతా 2లో..





2

## ఉద్యోగుల సమస్యల పరిష్కరించాలని ధర్నా

గజ్వేల్ డిస్ట్రిక్ట్ హాస్పిటల్ నందు తెలంగాణ మెడికల్ ఎంప్లాయిస్ యూనియన్ 1725(ఐ .ఎన్. టి. సి. అనుబంధ సంస్థ) ఆధ్వర్యంలో వైద్య ఆరోగ్య మరియు కుటుంబ సంక్షేమ శాఖలో పనిచేస్తున్న ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి కేంద్ర కమిటీ పిలుపు మేరకు దశల వారి ఆందోళనలో భాగంగా శుక్రవారం నాడు గజ్వేల్ జిల్లా కేంద్ర ఆసుపత్రి యందు ఒక్కరోజు ధర్న నిర్వహించచడం జరిగింది.

*- గజ్వేల్ ఏప్రిల్ 17 మనం న్యూస్*

# వాహన చోదకులు అణువు అణువు గమనించాలి

డిజిపి శివధర్ రెడ్డి.. గజ్వేల్ మహతి ఆడిటోరియంలో 'అరైవ్ అలైవ్' రోడ్డు భద్రత అవగాహన సదస్సు




రోడ్డు ప్రమాదాల నివారణే లక్ష్యంగా గజ్వేల్‌లోని మహతి ఆడిటోరియంలో నిర్వహించిన 'అరైవ్ అలైవ్' రోడ్డు భద్రత అవగాహన సదస్సు విజయవంతంగా ముగిసింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా తెలంగాణ రాష్ట్ర డీజీపీ శివధర్ రెడ్డి హాజరయ్యారు. జిల్లా కలెక్టర్ హైమావతి, పోలీస్ కమిషనర్ రష్మీ పెరుమాళ్ కూడా ఈ కార్యక్రమంలో పాల్గొని వాహనదారులకు దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా డిజిపి శివధర్ రెడ్డి మాట్లాడుతూ వాహన చోదకులు అణువణువు గమనిస్తూ వాహనాన్ని నడపాలని సూచించారు.

*-గజ్వేల్ ఏప్రిల్ 17 మనం న్యూస్*

2

# ధాన్యం కొనుగోళ్లను సజావుగా నిర్వహించాలి

మొదటి పేజీ తరువాయి

అదనంగా రూ.500 బోనస్ తో రూ . 2,889 లు , అందించనున్నట్లు తెలిపారు. రైతులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని సూచించారు. జిల్లాలో ధాన్యం కొనుగోళ్ల కోసం మొత్తం 226 కొనుగోలు కేంద్రాలు ప్రతిపాదించినట్లు వెల్లడించారు. వీటిలో ఐకేపీ ఆధ్వర్యంలో 97, ప్యాక్స్ ఆధ్వర్యంలో 97, డీసీఎంఎస్ ఆధ్వర్యంలో 31, ఎఫ్‌పీవో ఆధ్వర్యంలో ఒక కేంద్రం ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. ప్రతి కేంద్రంలో తార్పాలిన్లు, ఎలక్ట్రానిక్ తూకపు యంత్రాలు, తేమ కొలిచే మీటర్లు వంటి మౌలిక సదుపాయాలు సరిపడా ఉండేలా చూడాలని అధికారులను ఆదేశించారు. సెంటర్ నిర్వాహకులు ప్రతిపాదించిన రైస్ మిల్లర్లకు మాత్రమే ధాన్యాన్ని లారీల ద్వారా తరలించాలని, సొంత రవాణా వాహనాలు ఉపయోగించరాదని స్పష్టం చేశారు. గతంలో తలెత్తిన లోటుపాట్లను సరిచేసుకుని ఈసారి పారదర్శకంగా కొనుగోళ్లు నిర్వహించాలని అన్నారు. ఆన్లైన్ ట్యాబ్ నమోదు ప్రక్రియలో ఆలస్యం జరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. రైతులకు సీరియల్ నంబర్లు కేటాయించాలని పేర్కొన్నారు . అకాల వర్షాల సమయంలో ధాన్యాన్ని రక్షించే బాధ్యత సెంటర్ ఇన్‌చార్జిలదేనని హెచ్చరించారు. కొనుగోలు చేసిన ధాన్యాన్ని వెంటనే మిల్లర్లతో సమన్వయం చేసుకుని మిల్లులకు తరలించేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. వేసవికాలాన్ని దృష్టిలో ఉంచుకుని కొనుగోలు కేంద్రాల్లో రైతులకు తాగునీరు, నీడ సౌకర్యాలు, తేమ పరీక్షలు, గన్ని బ్యాగుల సరఫరా వంటి అన్ని సౌకర్యాలు కల్పించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో పౌరసరఫరాల శాఖ జిల్లా మేనేజర్ అంబాదాస్ రాజేశ్వర్, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి శివప్రసాద్, పిడి డిఆర్డిఏ జ్యోతి, జిల్లా సహకార శాఖ కిరణ్ కుమార్, ఏ సి ఎస్ ఓ రాజేశ్వర్ , డిపిఎం లు, ఏపీఎంలు, ప్యాక్స్ సెక్రటరీ లు ,వ్యవసాయ అధికారులు , సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# వాహన చోదకులు అణువు అణువు గమనించాలి




గజ్వేల్ ఏప్రిల్ 17 మనం న్యూస్ : “మనం ఆలోచించే లోపే ప్రమాదం జరిగిపోతుంది. ఆ సమయంలో మనకు రియాక్షన్ టైమ్ కూడా ఉండదు, అందుకే అప్రమత్తత చాలా ముఖ్యం.” హైవేలపై ప్రయాణించేటప్పుడు ఎల్లప్పుడూ ఎడమ వైపు మాత్రమే వెళ్లాలి. కేవలం ఇతర వాహనాలను ఓవర్‌టేక్ చేసే సమయంలో మాత్రమే కుడి వైపు ట్రాక్‌ను ఉపయోగించాలి. ఓవర్‌టేక్ చేసిన వెంటనే మళ్ళీ ఎడమ వైపునకు వచ్చేయాలి. ప్రస్తుత పర్యటనల్లో కేవలం 10 శాతం మంది మాత్రమే ఈ నిబంధన పాటిస్తున్నారని ఆయన విచారం వ్యక్తం చేశారు. రాత్రి వేళల్లో ఎదురుగా వాహనం వచ్చినప్పుడు తప్పకుండా లో–బీమ్ కు మారాలి. వాహనం దాటే వరకు లో–బీమ్‌లోనే ఉండాలి. అలాగే గ్రామాల గుండా ప్రయాణించేటప్పుడు కూడా లో–బీమ్ ఉపయోగించడం వల్ల ప్రజలకు ఇబ్బంది ఉండదు. ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలి, ముఖ్యంగా దాని స్ట్రాప్ ను గట్టిగా పెట్టుకోవాలి. అలాగే కారులో ప్రయాణించే వారందరూ (ముందు, వెనుక సీట్లలో) తప్పనిసరిగా సీట్ బెల్ట్ ధరించాలి. గ్రామీణ రోడ్ల నుండి హైవేపైకి వచ్చేటప్పుడు ఒక్క నిమిషం ఆగి, హైవేపై వెళ్లే వాహనాలకు దారి ఇచ్చిన తర్వాతే లోపలికి రావాలి. పరిసరాలను గమనిస్తూ, రోడ్డు మీద పూర్తి దృష్టి కేంద్రీకరించి వాహనం నడపాలని, పెద్ద వాహనాలకు వెనుక భాగంలో రిఫ్లెక్టివ్ స్టిక్కర్లు తప్పనిసరిగా ఉండాలని ఆయన సూచించారు. అనంతరం పోలీస్ కమిషనర్ రష్మీ పెరుమాళ్, మాట్లాడుతూ వాహనదారులకు భావోద్వేగపూరితమైన పిలుపునిచ్చారు. “‘అరైవ్ అలైవ్’ అంటే కేవలం ఒక ప్రచారం కాదు.. సురక్షితంగా ఇంటికి తిరిగి వస్తానని మీరు మీ కుటుంబ సభ్యులకు ఇచ్చే వాగ్దానం. ప్రతి డ్రైవర్ ట్రాఫిక్ నియమాలను పాటించడం ద్వారా తమ ప్రాణాలను మాత్రమే కాకుండా, తమ కోసం ఎదురుచూసే కుటుంబ సభ్యుల భవిష్యత్తును కూడా కాపాడుతారని పేర్కొన్నారు. వాహనదారులు అతివేగానికి వెళ్లకుండా నియంత్రించుకోవాలని, రోడ్డుపై ఎప్పుడూ అప్రమత్తంగా ఉంటూ ఎదుటి వాహనాల కదలికలను ముందే అంచనా వేయాలని సూచించారు. మద్యం సేవించి వాహనం నడపడం అనేది తనతో పాటు తోటి వాహనదారుల ప్రాణాలను కూడా ప్రమాదంలో పడేయడమేనని, మద్యం సేవించి వాహనాలు నడపవద్దని సూచించారు . హెల్మెట్ మరియు సీట్ బెల్ట్ ధరించడం వల్ల ప్రమాదం జరిగినప్పుడు ప్రాణాపాయం నుంచి బయటపడే అవకాశం ఉంటుందని ఆమె వివరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, రోడ్డు భద్రత అనేది ప్రతి ఒక్కరి సామాజిక బాధ్యత అని పేర్కొన్నారు. తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన ‘99 రోజుల ప్రజా పాలన – ప్రగతి ప్రణాళిక’ కార్యక్రమంలో భాగంగా నేడు ఈ ‘అరైవ్ అలైవ్’ ప్రోగ్రామ్‌ను కూడా జోడించడం జరిగిందని కలెక్టర్ తెలిపారు. రోడ్డు భద్రతపై ప్రజల్లో చైతన్యం తీసుకురావడానికి ఈ కార్యక్రమాన్ని వారం రోజుల పాటు నిర్వహిస్తున్నామని, రోజురోజుకు పెరుగుతున్న ప్రమాదాలను అరికట్టడమే దీని ప్రధాన ఉద్దేశమని వివరించారు. మోటార్ సైకిళ్లపై ముగ్గురు ప్రయాణించడం, పరిమితికి మించి లోడ్‌తో వాహనాలను నడపడం వంటి పనులు ప్రాణాంతకమని, వీటిని ఖచ్చితంగా మానుకోవాలని ఆమె సూచించారు. ప్రతి పౌరుడు రోడ్డు భద్రతా ప్రమాణాలు మరియు ట్రాఫిక్ నిబంధనల పట్ల కనీస అవగాహన కలిగి ఉండాలని కోరారు.

# ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి ధర్నా

గజ్వేల్ ఏప్రిల్ 17 మనం న్యూస్ : తెలంగాణ మెడికల్ ఎంప్లాయిస్ యూనియన్ గజ్వేల్ డివిజన్ అధ్యక్షులు శ్రీనివాస చారి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు రెండవ వేతన సవరణ సంఘం నివేదిక ప్రవేశపెట్టి తొందరగా అమలు చేయులని, ఐదు విడుదల కరువు బత్యం మంజూరు చేయుట కు, పాత పెన్షన్ ఓ. పి. ఎస్ విధానముఅమలు చేయుటకే, ఉద్యోగులకు రావలసిన బకాయిలు తక్షణమే చెల్లించాలన్నారు. అలాగే అక్రమ బదిలీలను రద్దు చేయుట, టైం స్కేల్ ఉద్యోగుల సర్వీసులను కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ లో పనిచేస్తున్న వారిని వెంటనే రెగ్యులర్ చేయుట, ఉద్యోగులందరికీ ఈ.ఎస్ ఐ వర్తించుటకు ఉద్యోగులకు 126 జీవో సవరించి అమలు చేయుట, దీర్ఘ కాలముగా పనిచేస్తున్న ఉద్యోగస్తుల ప్రమోషన్ కల్పించడం, జీవో 317 బాధితులకు ఉపశమనం కలిగించుటకు కొత్త జీవోను అమలు చేయులని, కొత్త రిక్రూట్మెంట్ ద్వారా సిబ్బంది యొక్క పని భారాన్ని తగ్గించలని గతంలో ఎన్నో పర్యాయాలు ప్రభుత్వ దృష్టికి సమస్యల పరిష్కారం కోసం నివేదించినప్పటికీ అమలు గాని పరిస్థితిలో ఉన్నందున మా యూనియన్ రాష్ట్ర సంఘం పిలుపుమేరకు ఒకరోజు ధర్నా నిర్ణయించడం జరిగింది. దశలవాదిగా చేపట్టే ఆందోళనలో భాగంగా తొలి దశలో ఆందోళనగా డైరెక్టర్ ఆఫ్ హెల్త్ డైరెక్టర్ ఆఫ్ మెడికల్ ఎడ్యుకేషన్ డైరెక్టర్ ఆఫ్ ప్రివెంటివ్ మెడిసిన్ మరియు వైద్య విధాన పరిషత్ సమస్యలలో ఈరోజు ధర్నాను విజయవంతం చేసినాము ఉదయం హాజరు సమయంలో రోగులకు అసౌకర్యం కలిగించకుండా నిరసన ప్రదర్శనలు నిర్వహించడం జరిగింది. తమరి దయతో ఈ విషయాన్ని పరిశీలించి తగువిధంగా నిర్ణయం తీసుకొని ఉద్యోగులకు మేలు జరుగుతుందని ఆశిస్తున్నామని గజ్వేల్ డివిజన్ తెలంగాణ మెడికల్ ఎంప్లాయిస్ యూనియన్ అధ్యక్షులు శ్రీనివాస చారి తెలిపినారు. ఈ కార్యక్రమంలో డి. శ్రీనివాసచారి. చీఫ్ ఫార్మసీ ఆఫీసర్ విమల, ఎఫ్సిబా నర్సింగ్ సూపరింటెండెంట్ సువర్ణ ,సీనియర్ నర్సింగ్ ఆఫీసర్స్ జగదాంబ, వకులాదేవి, నిర్మల, ఉమామహేశ్వరి, ఫార్మసీ ఆఫీసర్స్ మోహన్ బండారి స్వర్ణలత, శిరీష, రమాదేవి, నర్సింగ్ ఆఫీసర్స్ షాహిని ,రశ్మి ,శోభ, రాజు, గౌతమి, హెడ్ నర్సెస్ విమల దేవి, నిర్మల సానిటరీ ఇన్స్పెక్టర్ లక్ష్మి, నర్సింగ్ ఆఫీసర్స్ పుష్ప, ఉమా, రోజులిన్, హెల్త్ అసిస్టెంట్ దేవసాని వాసుదేవ్ ఈ.సీ.జీ. టెక్నీషియన్ రాజు ఆరోగ్యశ్రీ ఇన్చార్జి సురేందర్, సంతోష్ కనకయ్య, హాస్పిటల్ పారామెడికల్ సిబ్బంది మరియు సానిటరీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.





# వెల్టూర్ లో హిందూ సమ్మేళనం

మనం న్యూస్ ,సదాశివపేట ఏప్రిల్ 17: సదాశివపేట మండలం వెల్టూర్ గ్రామంలో హిందూ సమ్మేళన సమితి ఆధ్వర్యంలో శుక్రవారం హిందూ సమ్మేళన కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమంలో శ్రీశ్రీశ్రీ సర్వేశ్వరంబిక శివయోగి శివాచార్య శ్రీ శ్రీ గిరి శేషాద్రి మఠం పీఠాధిపతి తో పాటు..ముఖ్య వక్త లుగా..శ్రీమతి భార్గవి కళ్యాణి ,మెదక్ విభాగ సహకార్య నిర్వాహ కులు శ్రీ బొల్లి నర్సింలు , సదాశివపేట హిందూ సంఘాలు ,విశ్వహిందూ పరిషత్ జిల్లా అధ్యక్షులు పవన్ కుమార్ , సంఘం సభ్యులు. గ్రామ ప్రజలు అందరూ కూడా అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



# ఆసుపత్రిలో అగ్ని ప్రమాదాల నివారణ పరికరాలు తప్పనిసరి

## ఫైర్ స్టేషన్ ఆఫీసర్ బిక్షపతి

మనం న్యూస్ ,సదాశివపేట, ఏప్రిల్ 17 : అగ్నిమాపక వారోత్సవాలలో భాగంగా శుక్రవారం నాడు అగ్నిమాపక ఫైర్ స్టేషన్ ఆఫీసర్ బిక్షపతి ఆధ్వర్యంలో సదాశివపేటలోని ప్రవేట్ ఆసుపత్రీ సాయిరాం హాస్పిటల్ లో అగ్ని ప్రమాదాలపై అవగాహన కార్యక్రమం చేపట్టడం చేపట్టారు. హాస్పటల్లో అగ్ని ప్రమాదాల నివారణ పరికరాలు తప్పనిసరిగా ఉండాలని ఆస్పత్రిలోని డాక్టర్లకు, సిబ్బందికి వివరించారు. ఈ కార్యక్రమంలో ఫైర్ స్టేషన్ సిబ్బంది నరేష్ రెడ్డి మున్నాఫ్, తయాబ్, నవీన్ కుమార్, హైమద్, రవీందర్, చైతన్యకుమార్ తదితరులు పాల్గొన్నారు.



# అన్నదానం దేవుని సేవతో సమానం

**ఐవిఎఫ్ నాయకుడు నవీన్ కుమార్**



గజ్వేల్ ఏప్రిల్ 17 మనం న్యూస్ : ఆకలితో ఉన్న వ్యక్తికి అన్నం పెట్టడం దేవునికి సేవ చేయడంతో సమానం అని ఆర్యవైశ్య సంఘం బాచుపల్లి అధ్యక్షులు, ఐవీఎఫ్ గ్రేటర్ హైదరాబాద్ యూత్ అధ్యక్షులువంగపల్లి నవీన్ కుమార్ అన్నారు. ఐవీఎఫ్ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు ఉప్పల శ్రీనివాస్ గుప్తా ఆదేశాల మేరకు గత 20 మాసములుగా ఈ అన్న ప్రసాద వితరణ కార్యక్రమం చేస్తున్నామన్నారు. శుక్రవారం నాడు అమావాస్య సందర్భంగా బాచుపల్లి లోని మమతా మెడికల్ కాలేజ్ ఎదురుగా అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఆహారాన్ని అన్నం పరబ్రహ్మ స్వరూపంగా భావిస్తారని, ఇది శుభకర్మలను తెస్తుందని, మోక్షాన్ని సాధించడంలో సహాయపడుతుందని, మరియు పూర్వజన్మల పాపాలను నాశనం చేస్తుందని నమ్ముతారన్నరు. క్రమం తప్పకుండా అన్నదాన కార్యక్రమాలు చేస్తే, జీవితంలో అన్ని రంగాలలో అపారమైన ప్రయోజనాలను పొందవచ్చని నమ్మకం పూర్వం నుండి వస్తుందన్నారు. ఆకలితో ఉన్న జీవికి ఆహారం ఇవ్వడం కంటే మంచి పూజ లేదా మరొక ఆచారం లేదని భావిస్తారు. అన్నదానం అనేది మహాదానం. ఇది సనాతన ధర్మ సంప్రదాయంలో ముఖ్యమైన భాగం. అన్నదానం అనేది మానవునికి అన్నం పెట్టడానికే పరిమితం కాకుండా అన్ని జీవరాశులను ఆవరిస్తుంది. హిందూ గ్రంథాలలో అన్నదానం వైభవాన్ని చాటిచెప్పే అనేక కథలు ఉన్నాయి. వాటిలో పార్వతీ దేవి అన్నపూర్ణేశ్వరి దేవిగా కనిపించి శివునికి ఆహారం ఇవ్వడంలో ప్రముఖమైంది ఈ సందర్భంగా నవీన్ కుమార్ వివరించారు. ఈ కార్యక్రమంలో బాచుపల్లి డివిజన్ సభ్యులు రవీందర్, విద్యాసాగర్, వినయ్, కిరణ్, శ్రీహరి, సుమన్, యాదగిరి, గుణ, ఇతర సభ్యులు మరియు మహిళా విభాగ అధ్యక్షురాలు కవిత , సౌమ్య, పద్మ, రాధిక, కావ్య, ఇతర సభ్యులు పాల్గొన్నారు.

# బడీడు పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించాలి:ఎంఈఓ



మనం న్యూస్,రాయికోడ్ ఏప్రిల్ 17: సంగారెడ్డి జిల్లా రాయికోడ్ మండలంలోని సింగీతం గ్రామంలో ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమంలో భాగంగా శుక్రవారం ఉపాధిహామీ పనులు జరుగుతున్న చోటుకు వెళ్లి తల్లిదండ్రులు తమ పిల్లల్ని ప్రభుత్వ పాఠశాలలలో చేర్పించాలని మండల విద్యాధికారి జి.నర్సింలు కోరారు. ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పిస్తే కలిగే ప్రయోజనాల గురించి,పిల్లల భవిష్యత్తు గురించి తల్లిదండ్రులకు వివరించి చెప్పారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ శ్రావణి నిరంజన్, ఉప సర్పంచ్ మహేష్,సింగీతం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు శివకుమార్, ఉపాధ్యాయులు రఘునాథరెడ్డి, యాదయ్య, మల్లేశం మరియు ఉపాధి హామీ కూలీలు తదితరులు పాల్గొన్నారు.

# మృతురాలి కుటుంబానికి ఆర్థికసాయం

వర్గల్ ఏప్రిల్ 17 మనం న్యూస్: వర్గల్ మండల కేంద్రానికి చెందిన పత్తి శోభ అనారోగ్యంతో శుక్రవారం మృతి చెందింది. సమాచారం తెలుసుకున్న సిద్దిపేట జిల్లా వీరశైవ అధ్యక్షులు మహాదేవుని శ్రీనివాస్ ఆమె కుటుంబాన్ని పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపి 10వేల రూపాయలు ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఆయనతోపాటు వర్గల్ మండల వీరశైవ సమాజం గౌరవాధ్యక్షులు జంగం వీరభద్రయ్య, వర్గల్ లింగాయత్ సమాజం మండల అధ్యక్షులు ఇమ్మడి లింగప్ప తోపాటు తదితరులు ఉన్నారు.





## ప్రజల దాహార్తి తీర్చడానికె బోర్

**కౌన్సిలర్ గౌరీదేవి తుల్జారాం**

మనం న్యూస్ సదాశివపేట ఏప్రిల్ 17: స్థానిక పట్టణంలోని 22వ వార్డులోని అభివృద్ధి పనిలో భాగంగా ప్రజల దాహార్తిని తీర్చడానికి వార్డు కౌన్సిలర్ గారెల గౌరీదేవి తుల్జారాం (జీ టి . ఆర్) ఆధ్వర్యంలో స్థానిక కాలనీలో బోర్ వేయించారు. ఈ కార్యక్రమంలో వార్డు నాయకులు తుకుడే దాస్, గడిల వీరేశం, ,సలీం, హన్మయ్య తిరుపతి, రాజశేఖర్, అశోక్, బాలరాజ్ వార్డు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



# అన్నదానం గత కర్మలను తొలగిస్తుంది

**గౌరిశెట్టి శ్రీనివాస్**

గజ్వేల్ ఏప్రిల్ 17 మనం న్యూస్ : అన్నదానం చేయడం వలన దైవిక ఆశీర్వాదాలను ఆకర్షిస్తుందిని గౌరిశెట్టి శ్రీనివాస్ అన్నారు. శుక్రవారం నాడు అమావాస్య సందర్భంగా స్థానిక ఇందిరాపార్క్ చౌరస్తా వద్ద అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని మా తల్లిదండ్రులైన గౌరిశెట్టి మల్లయ్య విజయలక్ష్మి ల జ్ఞాపకార్థం ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని వివరించారు. ఈ కార్యక్రమానికి హాజరైన గజ్వేల్ ఆర్యవైశ్య నాయకులు నంగునూరు సత్యనారాయణ, సిద్ధి బిక్షపతి లు మాట్లాడుతూ అన్నదాన కార్యక్రమం గత కర్మలను తొలగించడానికి సహాయపడుతుంది, దీనితో గతించిన వారికి సంతృప్తిని ఇస్తుంది అని అన్నారు. అన్నదానం స్వీకరించిన వారి ఆశీస్సులు అన్నదానం చేసిన వారి జీవితంలో సానుకూలతను తెస్తాయి. అన్నదానం వలన పూర్వీకులను సంతోషపరుస్తుందని, వారికి మోక్షాన్ని పొందడంలో సహాయపడుతుందని పురాణాలు చెపుతాయని భావిస్తారన్నారు. క్రమం తప్పకుండా అన్నదాన కార్యక్రమాలు చేస్తే, జీవితంలో అన్ని రంగాలలో అపారమైన ప్రయోజనాలను పొందవచ్చని కొంతమంది నమ్మకం అని, ఇలా అన్నదానం వలన అనేక ప్రయోజనాలను ఉన్నాయి వివరించారు. అన్నదానం అంటే ఆహారాన్ని దానం చేసే పుణ్యకార్యం, ఇది వైదిక సంప్రదాయంలో అత్యున్నత దానంగా పరిగణించబడుతుంది . శాస్త్రాలు "అన్నదానం మహాదానం" అని కీర్తిస్తాయి, అంటే అన్ని దానాలలో అన్నదానం శ్రేష్ఠమైనది, ఎందుకంటే అది జీవాన్ని నిలబెడుతుంది అని మనస్ఫూర్తిగా నమ్మొచ్చని వారు తెలిపారు. తోట బిక్షపతి, కైలాస ప్రభాకర్, గంగిశెట్టి వెంకటేశం, దూపకుంట మైత్రములు, సముద్రాల అమర్నాథ్, గంగిశెట్టి ఉమేష్, సిద్ధి రామచంద్రం, జగ్గయ్య గారి రాజనారాయణ, శ్రీహరి, దూపకుంట లచ్చయ్యతోపాటు తదితరులు పాల్గొన్నారు.




# పేదింటి ఆడబిడ్డ పెళ్లికి చేయూత

**అనంత్ రెడ్డికి గ్రామస్తుల కృతజ్ఞతలు**

మనం న్యూస్ కొండాపూర్ ఏప్రిల్ 17 : చేర్ల గోపులారం గ్రామానికి చెందిన పెద్దాపురం దేవయ్య –స్వరూపల కుమార్తె బ్లెస్సి వివాహానికి గుంతపల్లి గ్రామ సర్పంచ్ పడమటి అనంత్ రెడ్డి తన సొంత నిధుల నుంచి రూ.10,000/– ఆర్థిక సహాయాన్ని అందజేశారు. పేదింటి ఆడబిడ్డ వివాహానికి పెద్దన్నగా నిలిచిన అనంత్ రెడ్డి సహకారం అందించడం కుటుంబ సభ్యులు, గ్రామస్తులు పేదింటికి పెద్దన్నగా నిలిచారు... ఆడబిడ్డ పెళ్లికి ఆదుకున్నందుకు రుణపడి ఉంటాం" అని ధన్యవాదాలు తెలిపారు. చేర్ల గోపులారం గ్రామ పెద్దలు, యువకులు, అనంత్ రెడ్డి యువసేన నాయకులు పాల్గొని అనంత్ రెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. పేదల సంక్షేమానికి ఎప్పుడూ ముందుంటూ ఇలాంటి సహాయ కార్యక్రమాలు అందించడం అభినందనీయమని గ్రామస్తులు పేర్కొన్నారు.

# కల్యాణలక్ష్మి.షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ

ఝరాసంగం, ఏప్రిల్ 17, మనం. న్యూస్ : తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న కల్యాణలక్ష్మి. షాదీ ముబారక్ పథకాల కింద చెక్కుల పంపిణీ కార్యక్రమం తుమ్మన్ పల్లి ఘనంగా నిర్వహించారు. సర్పంచ్ నజీయ్ అంజూమ్. షైక్ సోహిల్. సమక్షంలో,చెక్కులను లబ్ధిదారులకు అందజేశారు. గ్రామానికి చెందిన తలారీ. యశోద. నజీయ్ అంజుమ్. లకు చెక్కులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఖదిర్. హుసేన్, సలీమ్, హసన్ పాల్గొన్నారు.



# ఇప్పటికైనా రేవంత్‌రెడ్డి మాదిగలకు న్యాయం చేయాలి

**మాదిగల జనాభా శాతానికి తగినట్టుగా 10 నుండి 11% రిజర్వేషన్లు కేటాయించాలి**

**మంద కృష్ణ మాదిగ మాటలు కుల గణన రిపోర్ట్ ద్వారా నిజమయ్యాయి**

**ఆనాడు 9% రిజర్వేషన్ ను స్వాగతించిన వాళ్ళు జాతి ద్రోహులు**

**అన్ని రకాల ప్రభుత్వ నియామకాల్లో 11% వాటా మాదిగలకు ఇవ్వాలి**

**మహాత్మా పూలే ద్విశత జయంతి కమిటీలో మంద కృష్ణ మాదిగకు చోటు కల్పించినందుకు ప్రధానమంత్రికి కృతజ్ఞతలు**

**ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు లింగంపల్లి శ్రీనవాస్ మాదిగ**

**ఎమ్మార్పీఎస్ సిద్దిపేట జిల్లా అధ్యక్షులు ముక్కపల్లి రాజు మాదిగ**



సిద్ధిపేట రిపోర్టర్, ఏప్రిల్ 17 మనం న్యూస్ : తెలంగాణ రాష్ట్రంలో అత్యధిక జనాభా కలిగి ఉన్న ఏకైక కులం మాదిగలు మాత్రమే అని గత 12 సంవత్సరాలుగా మంద కృష్ణ మాదిగ చేస్తున్న ప్రకటన సత్యమని కుల గణన రిపోర్ట్ రుజువు చేసిందని, మా జనాభా 10% నుండి 11% ఉందని, ఎస్సీ వర్గీకరణ లో కూడా మాకు అంతే వాటా కేటాయించాలని మంద కృష్ణ మాదిగ గతంలో లేవనెత్తిన ప్రశ్నలు సంపూర్ణ న్యాయమని కుల గణన రిపోర్ట్ తో స్పష్టం అయిందని ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు లింగంపల్లి శ్రీనవాస్ మాదిగ, ఎమ్మార్పీఎస్ సిద్దిపేట జిల్లా అధ్యక్షులు ముక్కపల్లి రాజు మాదిగ అన్నారు. సిద్దిపేట ప్రెస్ క్లబ్ లో ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రెస్ మీట్ ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు లింగంపల్లి శ్రీనివాస్ మాదిగ,ముక్కపల్లి రాజు మాదిగ,ఎమ్మార్పీఎస్ సిద్దిపేట జిల్లా అధ్యక్షులతో కలిసి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన కుల గణన నివేదికలో మాదిగల జనాభా 10.3 % గా తేలిందని దానికి అనుగుణంగా ఎస్సీ వర్గీకరణలో 10 నుండి 11% రిజర్వేషన్లు కేటాయించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని డిమాండ్ చేశారు.ఎస్సీ వర్గీకరణ చట్టాన్ని తీసుకువచ్చే సమయంలోనే 9% రిజర్వేషన్ వల్ల మాదిగలకు అన్యాయం జరుగుతుందని మంద కృష్ణ మాదిగ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్ళారు. అయినా రేవంత్ రెడ్డి ఆనాడు న్యాయం చేయలేకపోయారు.ఇప్పుడు వచ్చిన కుల గణన రిపోర్ట్ ద్వారా మాదిగల జనాభా శాతం గణంకాలతో సహా ఋజువైందని,ఇప్పుడైనా రేవంత్ రెడ్డి వైఖరిలో మార్పు తెచ్చుకొని న్యాయం చేస్తారని ఆశిస్తున్నాం అని అన్నారు. సందర్భం వచ్చినప్పుడు న్యాయం చేస్తామని మాట్లాడిన ముఖ్యమంత్రి ఆ సందర్భం ఇప్పుడు వచ్చిందని గుర్తించాలని అన్నారు. మంద కృష్ణ మాదిగ జనాభా ప్రకారం మాదిగలకు 11% శాతం రిజర్వేషన్ ఇవ్వాలని ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తుంటే ముఖ్యమంత్రి మెప్పు కోసం కొంత జాతి ద్రోహులు మాదిగ మేధావుల ముసుగులో 9% రిజర్వేషన్లను స్వాగతించి తీరని అన్యాయం చేశారని అన్నారు.అలాంటి ద్రోహులకు కుల గణన రిపోర్ట్ చెంప పెట్టు లాంటిదని అన్నారు.మాదిగల జనాభా శాతానికి కన్న తక్కువ శాతం రిజర్వేషన్లు రావడాన్ని స్వాగతించిన ద్రోహులు ఇప్పుడు మాదిగ ప్రజలకు ఏం సమాధానం చెప్తారని ప్రశ్నించారు.కీలక ఘట్టంలో జాతికి వెన్నుపోటు పొడిచి తీరని ద్రోహం చేసిన వాళ్లకు జాతి గురించే మాట్లాడే నైతిక అర్హత లేదని అన్నారు.ద్రోహం ఎప్పటికైనా ఓడిపోతుందని సత్యమే ఎప్పటికైనా గెలిచి తీరుతుందని అన్నారు.జాతికి ద్రోహం చేసిన వాళ్లకు జాతి గురించి మాట్లాడే అర్హత ఇకపై లేదని అన్నారు. ఇక ప్రభుత్వం బహిరంగపరిచిన కుల గణన రిపోర్ట్ లో జనాభాలో మాదిగలు ప్రథమ స్థానంలో ఉన్నట్లుగానే దినసరి కూలీ పని చేసుకునే వారిలో, అలాగే భూమి లేని నిరుపేదలు అత్యధికంగా ఉన్న వారిలో కూడా మాదిగలే ప్రథమ స్థానంలో ఉన్నారు.ఇది మాదిగల పేదరికాన్ని, సామాజిక వెనుకబాటుతనాన్ని సూచిస్తుందని అన్నారు.గత 80 ఏళ్ల కాలంలో మాదిగలలో ఉన్న పేదరికాన్ని తొలగించడానికి ఏ ప్రభుత్వం కూడా చిత్తశుద్ధితో పని చేయలేదని అన్నారు .ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాదిగలలో ఉన్న పేదరికాన్ని తొలగించడానికి తగిన సంక్షేమ పథకాల్ని ప్రవేశ పెట్టాలని, ప్రభుత్వ భూములను మాదిగలకు పంచాలని డిమాండ్ చేశారు. అన్ని రకాల ప్రభుత్వరంగ నియామకాల్లో 11% వాటా మాదిగలకు కేటాయించాలని డిమాండ్ చేశారు. అత్యధిక జనాభా కలిగిన మాదిగలు శాసనమండలి లో , లోక్ సభ లో, రాజ్యసభలో, నామినేటెడ్ పోస్టులో ఒక్కరు కూడా లేరని, ఈ అన్యాయానికి కాంగ్రెస్ ప్రభుత్వమే కారణమని అన్నారు. తెలంగాణలో అత్యధిక జనాభా కలిగిన మాదిగలు మంద కృష్ణ మాదిగ నేతృత్వంలో బలమైన నిర్మాణాత్మక శక్తిగా ఎదగడానికి మరింత సంఘటితం కావాలని అన్నారు. ఇటీవల కేంద్ర ప్రభుత్వం మహాత్మ జ్యోతిరావు పూలే ద్విశత జయంతి ఉత్సవాలను రెండు సంవత్సరాల పాటు నిర్వహించడానికి నిర్ణయం తీసుకుందని , అందుకోసం ప్రధానమంత్రి చైర్మన్ గా 126 మందితో కమిటీ ఏర్పాటు చేసిందని, ఆ కమిటీలో ఎమ్మార్పీఎస్ అధినేత పద్మశ్రీ మంద కృష్ణ మాదిగను సభ్యుడిగా నియమించడం జరిగిందని, అందుకు దేశ ప్రధాని నరేంద్ర మోడీకి యావత్తు మాదిగ జాతి తరుపున కృతజ్ఞతలు తెలిపారు.ఇది మాదిగలు ఇచ్చిన గుర్తింపు, గౌరవంగా బావిస్తామని అన్నారు.ఈ నిర్ణయంపై హర్షం వ్యక్తం చేస్తున్నామని అన్నారు. దేశంలో మొదటిగా మహాత్ముడిగా నిలిచిన పులే సేవలను స్మరించుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత అన్నారు. పెర్క పర్శరాములు మాజీ జిల్లా అధ్యక్షుడు, దండు శంకర్ విహెచ్పిఎస్ ఉమ్మడి మెదక్ జిల్లా కన్వీనర్ ,సామ్రాట్ ప్రకాష్ ఎంఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షుడు, చుంచు రమేష్ మాజీ జిల్లా అధికార ప్రతినిధి,జేరిపోతుల లక్ష్మణ్ మాదిగ, మాజీ జిల్లా వైస్ ప్రెసిడెంట్,బింగి పవన్ కళ్యాణ్ ఎమ్మార్పీఎస్ జిల్లా కార్యదర్శి,బింగి నవీన్ ఉప సర్పంచ్, ఎల్లయ్య బీజేఆర్ ప్రెసిడెంట్, దండు కనుకయ్య, గుండుకాడి బాబు, చింతమడక పర్శరములు,పొన్నాల కనుకయ్య,బింగి బాలకిషన్, బొత్త దుర్గయ్య, దాకాని కనకరాజు, తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ ప్రజల ఆత్మగౌరవాన్ని దెబ్బతీసేలా బిజెపి ఎంపీ వ్యాఖ్యలు

**ఎంపీ తేజస్విసూర్య లోక్ సభలో కొనసాగే అర్హత లేదు**

**తెలంగాణ చరిత్ర తెలుసుకొని మాట్లాడాలి**

**ఎంతోమంది ఆత్మబలి దానాలతో తెలంగాణ ఏర్పాటు అయింది**

**బుర్ర శ్రీనివాస్ గౌడ్,తెలంగాణ ఉద్యమకారుల ఐక్యవేదిక స్టేట్ జనరల్ సెక్రెటరీ**



హుస్నాబాద్ ఏప్రిల్ 17 మనం న్యూస్ : తెలంగాణ రాష్ట్ర ప్రజల ఆత్మగౌరవాన్ని దెబ్బతీసేలా కర్ణాటక బీజేపీ ఎంపీ తేజస్వి సూర్య మాట్లాడడం సరికాదని ఆయన ఎంపీగా లోక్ సభలో కొనసాగే అర్హత లేదని తెలంగాణ ఉద్యమకారుల ఐక్యవేదిక స్టేట్ జనరల్ సెక్రెటరీ బుర్ర శ్రీనివాస్ గౌడ్ అన్నారు.శుక్రవారం హుస్నాబాద్ లో ఆయన విలేకరులతో మాట్లాడుతూ తెలంగాణ గురించి, తెలంగాణ పోరాటం గురించి అవగాహన లేని దద్దమ్మ మాటలు మాట్లాడుతున్నాడని, పార్లమెంటులో తెలంగాణ రాష్ట్ర ఏర్పాటును పాకిస్తాన్ దేశ విభజనతో పోల్చిన బీజేపీ ఎంపీ తేజస్వీ సూర్య వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు.తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు మీద బీజేపీ ఎంపీ తేజస్వీ సూర్య వ్యాఖ్యలు అవివేకం అని,తెలంగాణ రాష్ట్ర ఏర్పాటును పాకిస్తాన్, భారత్ విభజనతో పోల్చడం మూర్ఖత్వం అని ఆయన అన్నారు.తెలంగాణ ఆవిర్భావం దశాబ్దాల పోరాట ఫలితమని, తెలంగాణ సకల జనుల పోరాటం, అని ఆత్మబలిదానాల ఫలితం అని భారత రాజ్యాంగానికి లోబడి దేశ అత్యున్నత పార్లమెంట్ ఆమోదంతో తెలంగాణ రాష్ట్రం ఏర్పడిందని ఆయన తెలిపారు. దేశ పార్లమెంట్ లో తెలంగాణపై విషం చిమ్ముతుంటే తెలంగాణ ప్రజల ఓట్లతో ఎంపీలుగా ఎన్నికైన 8 మంది బీజేపీ ఎంపీలు తేజస్వీ సూర్య వ్యాఖ్యలను ఖండించకుండా ఎందుకు మౌనంగా కూర్చున్నారో తెలంగాణ ప్రజలకు సమాధానం చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు.తెలంగాణను కించపరిచే విధంగా మాట్లాడిన తేజస్విసూర్య తన మాటల్ని వెంటనే వెనక్కి తీసుకోవాలని బిజెపి పార్టీ తెలంగాణ ప్రజలకు భేషరతుగా క్షమాపణ చెప్పాలని, బిజెపి ఎంపీ అలా అడ్డగోలుగా మాట్లాడుతున్నా తెలంగాణ రాష్ట్రం నుంచి ఇద్దరు కేంద్ర మంత్రులు.. కిషన్ రెడ్డి, బండి సంజయ్ , నిమ్మకు నీరెత్తినట్లు ఉండడం సిగ్గుచేటని. తేజస్వి సూర్య వ్యాఖ్యల పట్ల ప్రజలకు ఏం సమాధానం చెబుతారని కేంద్ర మంత్రులను ఆయన ప్రశ్నించారు. తెలంగాణ పట్ల అవివేకంగా మాట్లాడిన బిజెపి ఎంపీ తేజస్వి సూర్య లోక్ సభలో కొనసాగే అర్హత లేదని ఆయన అన్నారు.



## నలుమాల నవీన్ కు దళిత రత్న పురస్కారం

నంగునూరు ఏప్రిల్ 17 మనం న్యూస్ : సిద్దిపేట జిల్లా నంగునూరు మండలం నర్మేట గ్రామానికి చెందిన నలుమాల నవీన్ రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా నిర్వహించిన డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ జయంతి సందర్భంగా ప్రతిష్టాత్మకమైన దళిత రత్న పురస్కారాన్ని అందుకోవడం పట్ల నర్మేట గ్రామ ప్రజలు హర్షం వ్యక్తం చేస్తూ శాలువతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా సర్పంచ్ శనిగరం స్వాతి బాబు మాట్లాడుతూ నలుమాల నవిన్ చిన్న వయసులోనే బాబాసాహెబ్ అంబేద్కర్ ఆశయాలకు అనుగుణంగా నడుచుకుంటూ, సామాజిక సేవా కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొనడం అభినందనీయమన్నారు. సమాజంలో వెనుకబడిన వర్గాల అభ్యున్నతి కోసం నవిన్ చేస్తున్న కృషికి ఈ అవార్డు తగిన గుర్తింపు అభివర్ణించారు. భవిష్యత్తులో నవిన్ మరిన్ని ఉన్నత పురస్కారాలు అందుకోవాలని, తన సేవా గుణంతో గ్రామానికి మరింత మంచి పేరు తీసుకురావాలని సర్పంచ్ శనిగరం స్వాతి బాబు ఆకాంక్షించారు. నలుమాల నవిన్ మాట్లాడుతూ భవిష్యత్తులో కూడా సమాజ సేవలో ముందుండి పనిచేస్తానని, ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కంటెస్టెడ్ సర్పంచ్ అభ్యర్థి కట్ట రోజా ఎల్లయ్య, వార్డు మెంబర్లు చేర్యాల మల్లేశం, వేల్పుల తిరుపతి, మాజీ వార్డు మెంబర్లు ముడికే పర్శరాములు, బోదాసు కనకయ్య, నార్లపురం రాజు, మంకాల నర్సింలు, జర్నలిస్ట్ ముష్మీర్ పర్శరాములు మరియు వేల్పుల నర్సింలు, లింగంపల్లి కిష్టయ్య, కట్ట శ్రీనివాస్, గట్టు బాలయ్య, చేర్యాల పర్శరాములు, బొజ్జ రమణతం గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



## మృతుల కుటుంబాలను ఎమ్మెల్యే కేఎంఆర్ పరామర్శ

జహీరాబాద్ ఏప్రిల్ 17 మనం న్యూస్: జహీరాబాద్, మొగుడం పల్లి మండలాల్లోని వివిధ ప్రాంతాలకు చెందిన ప్రముఖులు ఆకస్మికంగా మరణించారు. వారు మృతి చెందారన్నా విషయం తెలుసుకున్న స్థానిక ఎమ్మెల్యే కొనింటి మాణిక్ రావు తన అనుచరులతో కలిసి ఆయా ప్రాంతాల్లో మృతి చెందిన వ్యక్తుల ఇళ్ళకు వెళ్ళి, వేర్వేరుగా వారి కుటుంబ సభ్యులను ఓదార్చి, మనోధైర్యాన్ని అందించి, ప్రత్యేకించి పరామర్శించారు. ముందుగా ఎమ్మెల్యే కొనింటి మాణిక్ రావు మొగుడంపల్లి మండల బిఆర్ఎస్ పార్టీ మాజీ అధ్యక్షులు నారాయణ మాతృమూర్తి పార్థివదేహాన్ని సందర్శి, ఘనంగా నివాళులు ర్పించారు.ఆమె కుటుంబ సభ్యులను ఓదార్చి, మనోధైర్యాన్ని అందించారు. అనంతరం జహీరాబాద్ పట్టణంలోని గడి వీధికి చెందిన పాండు తండ్రి మరణించడం జరిగింది. ఈ విషయం తెలుసు కున్న ఎమ్మెల్యే కొనింటి మాణిక్ రావు తన అనుచరులతో వారి నివాసానికి చేరుకొని పార్థివదేహానికి నివాళులు అర్పించిననంతరం కుటుంబ సభ్యులకు ప్రగాఢ సంతాపాన్ని సానుభూతి తెలిపారు. ఎమ్మెల్యేతో పాటుగా జహీరాబాద్ వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ ఛైర్మన్ జి.గుండప్ప యాదవ్, జహీరాబాద్ మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు తట్టు నారాయణ యాదవ్ కురుమ, మొగుడంపల్లి మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు సంజీవ్ రెడ్డి, మున్సిపల్ మాజీ ఛైర్మన్ మొహమ్మద్ తంజీం అహ్మద్, కౌన్సిలర్ మహిపాల్ యాదవ్, పార్టీ నాయకులు రాజా రమేష్, తిమోతి, మొహమ్మద్ అక్బర్ తదితరులు ఉన్నారు.



## రాజ్ కుమార్ గౌడ్ సన్మానించిన డిజిపి

గజ్వేల్ ఏప్రిల్ 17 మనం న్యూస్ : సామాజిక సేవలో ముందుంటూ అందర్నీ ఆప్యాయంగా పలకరిస్తూ సేవా కార్యక్రమాల్లో ముందున్నందుకు గాను అబ్బ బోని రాజ్ కుమార్ గౌడ్ ను రాష్ట్ర పోలీస్ డిజిపి శివధర్ రెడ్డి సన్మానించారు. శుక్రవారం నాడు గజ్వేల్ పట్టణంలోని మహతి ఆడిటోరియంలో నిర్వహించిన ఓ కార్యక్రమానికి హాజరైన రాష్ట్ర డిజిపి సామాజిక సేవలో ముందున్న రాజ్ కుమార్ గౌడ్ అందరికీ ఆదర్శప్రాయుడని కొనియాడారు. మునుముందు కూడా సామాజిక సేవలో అవిశ్రాంతంగా పాల్గొని అందరి మన్ననలను పొందాలని ఆయన రాజ్ కుమార్ కు సూచించారు.



## సంగారెడ్డి మున్సిపల్ కోఆప్షన్ సభ్యుల ఎంపిక

సంగారెడ్డి ఏప్రిల్ 17 మనం న్యూస్ ప్రతినిధి .. సంగారెడ్డి మున్సిపల్ ఆప్షన్ అభ్యర్థుల ఎంపిక చేశారు. టీజీఐసీ చైర్మన్ నిర్మల జగ్గారెడ్డి ఎంపిక చేసినట్లు సంగారెడ్డి పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు వెల్లడించారు ఎంపికైన వారిలో ముగ్గురిలో ఇద్దరు మాజీ కౌన్సిలర్లే ఉన్నారు. రాంనగర్ మాజీ కౌన్సిలర్ శివశంకర్ శివాజీ నగర్ కి చెందిన మాజీ కౌన్సిలర్ కల్వకుంట యశోద మైనార్టీ నుండి రిక్షా కాలనీకి చెందిన మహమ్మద్ సలావుద్దీన్ పేర్లు ఖరార్. చేసినట్లు జార్జ్ తెలిపారు.

## ప్రభుత్వ భూముల పరిరక్షణ,సక్రమ వినియోగంపై ప్రత్యేక దృష్టి

**అక్కన్నపేట మండల ఎమ్మార్వో మధుసూదన్**

**రామవరం గ్రామ సందర్శన, ఐకెపి కేంద్రం తనిఖీ**



(మనం న్యూస్)అక్కన్నపేట్ ఏప్రిల్ 17 : అక్కన్నపేట మండల పరిధిలో ప్రభుత్వ భూముల పరిరక్షణకు అక్రమ వినియోగం పై ప్రత్యేక దృష్టి సారిస్తున్నట్లు పక్కన పేట మండల తహసిల్దార్ మధుసూదన్ తెలిపారు. శుక్రవారం రామవరం గ్రామ సందర్శనలో భాగంగా ఐకెపి కేంద్రాన్ని సమగ్రంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఐకెపి కేంద్రం కోసం గ్రామ పరిధిలోని 476 సర్వే నంబర్లకు సంబంధించిన భూములను రికార్డుల ఆధారంగా పరిశీలించగా, దాదాపు 5 ఎకరాల 33 గుంటల ప్రభుత్వ భూమి ఉన్నట్లు గుర్తించారు. ఈ భూమిని ఐకెపి కేంద్రానికి కేటాయించాలని సర్పంచ్ శ్రీశైలం కోరారు. సంబంధిత భూములపై పూర్తి స్థాయి ధృవీకరణ చేపట్టి, వాటిని ప్రభుత్వ నియమావళి ప్రకారం పరిరక్షించేందుకు తగిన చర్యలు తీసుకోవాలని ఎమ్మార్వో అధికారులకు సూచించారు.అలాగే ప్రభుత్వ భూములపై ఎలాంటి అక్రమ ఆక్రమణలు జరగకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని, స్థానిక స్థాయిలో అధికారులు నిరంతరం పర్యవేక్షణ కొనసాగించాలని ఆదేశించారు. గ్రామ ప్రజలు కూడా ప్రభుత్వ భూముల పరిరక్షణలో భాగస్వాములు కావాలని కోరారు.ఈ తనిఖీ కార్యక్రమంలో డిటి లక్ష్మీనారాయణ, ఆర్ఐ జావేద్ పాషా, జిపిఏ భూపాల్,గ్రామ కార్యదర్శి, గ్రామ సర్పంచ్ శ్రీశైలం, ఉప సర్పంచ్ లింగాల కనకయ్య , స్థానిక అధికారులు పాల్గొన్నారు.

## మృతురాలి కుటుంబానికి ఆర్థిక సహాయం



నంగునూరు ఏప్రిల్ 17 మనం న్యూస్ :- సిద్దిపేట జిల్లా నంగునూరు మండల కేంద్రంలో నిరుపేద కుటుంబానికి గొడుగు సత్తయ్య భార్య యాదవ్వ అనారోగ్యంతో శుక్రవారం ఉదయం మృతి చెందడం జరిగింది, మృతురాలికి కుమారుడు, ఇద్దరు కూతుళ్లు ఉన్నారు,ఆమె మరణించడంతో కుటుంబం పెద్ద దిక్కు కోల్పోయి విచారంలో ఉన్నారు,బిఆర్ఎస్ సీనియర్ నాయకులు చౌదుచర్ల జయపాల్ రెడ్డి ఇట్టి విషయాన్ని మాజీ మంత్రి హరీష్ రావు కు తెలుపగా ఆయన విచారం వ్యక్తం చేస్తూ ఆర్థిక సహాయాన్ని అందజేయాలని జయపాల్ రెడ్డి సూచించగా మృతురాలి కుటుంబాని ఐదు వేల రూపాయలు ఆర్థిక సహాయంను సర్పంచ్ సానాదుల బాలపోచయ్య ద్వారా అందించారు, ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు అప్పిసు నర్సింలు, గౌరబోయిన పోచయ్య, స్వామి, నీల భూమయ్య, స్వామి, ముదిరాజ్ కుల పెద్దలు గౌర బోయిన సంపత్ చింతల రాజ్, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రైవేటు పాఠశాలలకు దీటుగా అంగన్వాడి కేంద్రాలు

**గుమ్మడిదల మున్సిపల్ చైర్మన్ : కుమార్ గౌడ్**

**ఘనంగా చిన్నారుల గ్రాడ్యుయేషన్ డే సంబరాలు**

గుమ్మడిదల ( మనం న్యూస్ ) ఏప్రిల్ 17: ప్రభుత్వ అంగన్వాడీ కేంద్రాలు ప్రైవేటు పాఠశాలలకు దీటుగా ఏమాత్రం తీసిపోకుండా నాణ్యమైన విద్యను చిన్నారులకు సమాజంపై అవగాహన కల్పిస్తున్నాయని గుమ్మడిదల మున్సిపల్ చైర్మన్ చిన్న పాపాని కుమార్ గౌడ్ పేర్కొన్నారు. మున్సిపల్ కేంద్రంలోని ప్రాథమిక పాఠశాల ఆవరణలో ఐదు అంగన్వాడీ కేంద్రాల పరిధిలోని చిన్నారులకు స్కూల్ డే గ్రాడ్యుయేషన్ డే ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా చిన్నారులు ఏడాదికాలంగా నేర్చుకున్న వివిధ రకాల సాంస్కృతిక కార్యక్రమాలు పలువురిని ఆకర్షితులను చేశాయి. అంగన్ వాడి విద్యను పూర్తి చేసుకొని ప్రాథమిక పాఠశాలకు వెళుతున్న 20 మంది విద్యార్థిని విద్యార్థులకు ధ్రువీకరణ పత్రాలు వారు అందజేశారు. ఈ కార్యక్రమంలో సి డి పి ఓ జయరాం నాయక్, గుమ్మడిదల మున్సిపల్ వైస్ చైర్మన్ చిమ్ముల సంధ్య గోవర్ధన్ రెడ్డి, కౌన్సిలర్లు మాధవి, రమేష్, చక్రపాణి, కుమార్ గౌడ్ నాయకులు శ్రీనివాస్ రెడ్డి, అంగన్ వాడి సూపర్వైజర్ కవిత, టీచర్లు, తల్లిదండ్రులు, తదితరులు పాల్గొన్నారు.





## చలివేంద్రం ప్రారంభించిన మున్సిపల్ చైర్మన్ కుమార్ గౌడ్

గుమ్మడిదల ( మనం న్యూస్ ) ఏప్రిల్ 17 : గుమ్మడిదల మున్సిపల్ పరిధిలోని బొంతపల్లి గ్రామంలో వార్డు కౌన్సిలర్ గిద్దే విజయలక్ష్మి ఆధ్వర్యంలో గిద్దె రాజు చారిటబుల్ ట్రస్ట్ ద్వారా ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని శుక్రవారం నాడు గుమ్మడిదల మున్సిపల్ చైర్మన్ కుమార్ గౌడ్ వైస్ చైర్మన్ చిమ్ముల సంధ్యా గోవర్ధన్ రెడ్డి తో కలిసి ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గిద్దె రాజు చారిటబుల్ ట్రస్ట్ ద్వారా చలివేంద్రాన్ని ఏర్పాటు చేసినందుకు వారిని ప్రత్యేకంగా అభినందించారు. ప్రస్తుత పరిస్థితుల్లో ఎండలు తీవ్రంగా ఉన్నందున దాహార్తిని తీర్చేందుకు ఇలాంటి చలివేంద్రాలు ఎంతగానో దోహదపడతాయని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వార్డు కౌన్సిలర్లు, పలువురు నాయకులు, తదితరులు పాల్గొన్నారు.



## పార్లమెంట్‌లో ఎంపీ తేజస్వి వ్యాఖ్యలకు ఖండిస్తున్నాం

### వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ దేవులపల్లి యాదగిరి

నంగునూరు ఏప్రిల్ 17 మనం న్యూస్ :-సిద్దిపేట జిల్లా నంగునూరు మండల కేంద్రంలో విలేకరుల సమావేశంలో నంగునూరు వ్యవసాయ మార్కెట్ చైర్మన్ దేవులపల్లి యాదగిరి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం అనేది ఎంతో మంది అమరవీరుల త్యాగాల ఫలితంగా ఏర్పడిందని ఆయన స్పష్టం చేశారు. తెలంగాణ ఉద్యమ చరిత్రపై అవగాహన లేకుండా తెలుగు రాష్ట్రాలను బ్రిటిష్ పాలన సమయంలో భారత్ నుంచి పాకిస్తాన్‌ను విడదీసినట్లుగా పోల్చడం సిగ్గుచేటు చర్య అని విమర్శించారు. తెలంగాణ ప్రాంతంపై విషపూరిత వ్యాఖ్యలు చేస్తున్నప్పటికీ తెలంగాణ రాష్ట్ర బీజేపీ ఎంపీలు, కేంద్ర మంత్రులు మౌనం వహించడం ఆశ్చర్యకరమని ఆయన అన్నారు. ఈ నేపథ్యంలో, తేజస్వి సూర్య తో బేషరత్తుగా క్షమాపణ చెప్పించడంతో పాటు ఆయనను ఎంపీ పదవి నుంచి తొలగించాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేయాలని మార్కెట్ చైర్మన్ దేవులపల్లి యాదగిరి కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పాల్గొన్నారు.

## కొనసాగుతున్ అగ్నిమాపక జాతీయ వారోత్సవాల అవగాహన ప్రదర్శన

జహిరాబాద్ ఏప్రిల్ 17 మనం న్యూస్: నేషనల్ ఫైర్ సర్వీస్ వీక్-2026 కార్యక్రమాల భాగంగా శుక్రవారంనాడు ఫైర్ స్టేషన్ జహీరాబాద్ ఆధ్వర్యంలో సిటీ సెంటర్ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్, తహశీల్దారు వారి కార్యాలయం రహదారి, జహీరాబాద్ మండలంలో ఫైర్ సేఫ్టీ అవగాహన కార్యక్రమంమాన్ని నిర్వహించబడింది. ఈ కార్యక్రమం స్టేషన్ ఫైర్ ఆఫీసరు పి. గోపాల్ పర్యవేక్షణలో నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో భాగంగా అగ్ని ప్రమాదాల నివారణ, అత్యవసర పరిస్థితుల్లో తీసుకోవాల్సిన చర్యలు, ఎలక్ట్రికల్ సేఫ్టీ, ఎమర్జెన్సీ సమయంలో సురక్షితంగా బయటకు వెళ్లే విధానం (ఎవాక్యుయేషన్) గురించి అవగాహన కల్పించారు. అగ్ని ప్రమాదాలను ఎలా నివారించాలి మరియు అత్యవసర పరిస్థితుల్లో ఎలా స్పందించాలి అనే విషయా లను వివరించారు. ఫైర్ ఎక్స్ టింగ్వి షర్ల వినియోగంపై కూడా ప్రదర్శనలు ఇచ్చారు.అదనంగా, ఆసుపత్రి ప్రాంగణంలో ఫైర్ డ్రిల్స్, ఫస్ట్ ఎయిడ్, ఫైర్ ఫైటింగ్ శిక్షణ నిర్వహించి అత్యవసర పరిస్థితుల్లో సిబ్బంది సిద్ధంగా ఉండేలా చేశారు.



## సంగారెడ్డి-అందోల్ సమస్యలపై
# కలెక్టర్‌ను కలిసిన, ఎమ్మెల్యే, మాజీ ఎమ్మెల్యే



సంగారెడ్డి ఏప్రిల్ 17 మనం న్యూస్ ప్రతినిధి .సంగారెడ్డి ,అందోల్ నియోజకవర్గాలకు సంబంధించిన పలు కీలక సమస్యలపై జిల్లా కలెక్టర్ ప్రావీణ్య ని సంగారెడ్డి ఎమ్మెల్యే చింత ప్రభాకర్ , అందోల్ మాజీ ఎమ్మెల్యే చంటి క్రాంతి కిరణ్ , కలిసి వినతిపత్రం సమర్పించారు.

అందోల్ ప్రాంత రైతుల సమస్యలపై మాజీ ఎమ్మెల్యే చంటి క్రాంతి కిరణ్ మాట్లాడుతూ, సింగూర్ ప్రాజెక్టు నుంచి నీటి అసమాన పంపిణీ కారణంగా అందోల్ ప్రాంత రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. గత రెండున్నర సంవత్సరాలుగా లెఫ్ట్ కాలువ ద్వారా ఒక్క చుక్క నీరు కూడా విడుదల కాలేదని, మరోవైపు దిగువ ప్రాంతాలు మరియు ఘనాపూర్ ఆయకట్టు ప్రాంతాలకు మాత్రం నీరు అందుతున్నదని తెలిపారు. సింగూర్ డ్యామ్‌లో తగినంత నీరు ఉన్నప్పటికీ "రిపేర్ పనులు" పేరుతో ఆలస్యం జరుగుతోందని విమర్శించారు. దీంతో పుల్కల్, అందోల్ మండలాల్లోని విస్తారమైన సాగుభూములు నీటి లేమితో నిర్జీవంగా మారుతున్నాయని పేర్కొన్నారు. గత రెండు యాసంగి సీజన్లలో రైతులు పంటలు వేయకుండా భూములను పాడుబడినట్టే ఉంచాల్సి వచ్చిందని తెలిపారు. ఇటీవల డ్యామ్ నీరు ముందస్తు సమాచారం లేకుండా విడుదల చేయడంతో పోచారం, ముద్దాయిపేట్, పుల్కల్, మిమ్పూర్, ఈసాజీపేట్, గంగోజిపేట్ గ్రామాల్లో వరదలు సంభవించి వందల ఎకరాల పంటలు మునిగిపోయాయని చెప్పారు. అయినప్పటికీ బాధిత రైతులకు ఇప్పటివరకు పరిహారం అందలేదని అన్నారు.

### ప్రభుత్వానికి సూచనలు

రైతులకు "క్రాప్ హాలిడే" లేదా తగిన పరిహారం అందించాలి. డ్యామ్ మరమ్మతు పనులను వేగవంతం చేయాలి, వచ్చే సీజన్ నుంచి అందోల్ ప్రాంతానికి సాగునీరు అందేలా చర్యలు తీసుకోవాలి. నష్టపోయిన రైతులకు తక్షణ సహాయం అందించాలి. రైతుల సమస్యలను అత్యవసరంగా పరిష్కరించాలని కలెక్టర్‌ను కోరారు.

### సంగారెడ్డి నియోజకవర్గ సమస్యలు

సంగారెడ్డి ఎమ్మెల్యే చింత ప్రభాకర్ , నియోజకవర్గంలోని పలు పెండింగ్ పనుల వివరాలను కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లారు. గిర్మాపూర్ సాంఘిక సంక్షేమ శాఖ హాస్టల్‌లో తాగునీటి సమస్య తీవ్రంగా ఉందని, దాని పరిష్కారానికి వెంటనే ఆర్వో ప్లాంట్ ఏర్పాటు చేయాలని కోరారు. వెంటనే స్పందించిన కలెక్టర్ ఆర్వో. ప్లాంట్ ఏర్పాటుకు కృషి చేస్తామని ఎమ్మెల్యేకి తెలిపారు. అలాగే నియోజక వర్గంలో కొనసాగుతున్న పెండింగ్ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులను ఆదేశించాలని విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా ఇద్దరు నేతలు ప్రజా సమస్యలను ప్రాధాన్యతగా తీసుకుని త్వరిత పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని కలెక్టర్ గారిని కోరారు. కార్యక్రమంలో నాయకులు జైపాల్ రెడ్డి, మాజీ సీడీసీ చైర్మన్ కాసాల బుచ్చిరెడ్డి,విజయ్ తదితరులు ఉన్నారు.

# అగ్నిమాపక సిబ్బంది సేవలు ఎనలేనివి




హుస్నాబాద్ ఏప్రిల్ 17 మనం న్యూస్ : హుస్నాబాద్ పట్టణంలోని ఫైర్ స్టేషన్‌లో శుక్రవారం వాసవి క్లబ్ గ్రేటర్ హుస్నాబాద్ మరియు వనిత క్లబ్‌ల ఆధ్వర్యంలో అగ్నిమాపక సిబ్బందికి సన్మాన కార్యక్రమం నిర్వహించారు. అగ్నిమాపక వారోత్సవాల సందర్భంగా ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసినట్లు క్లబ్ సభ్యులు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అగ్ని ప్రమాదాల నివారణలో ఫైర్ సిబ్బంది తమ ప్రాణాలను సైతం లెక్క చేయకుండా సేవలు అందిస్తూ, ప్రజల ప్రాణాలు మరియు ఆస్తులను రక్షిస్తున్నారని కొనియాడారు. వారి సేవలు సమాజానికి ఎంతో మేలుచేస్తున్నాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఫైర్ స్టేషన్ ఎస్ఐ సిహెచ్ రాజయ్య, వాసవి క్లబ్ అధ్యక్షుడు వనపర్తి వంశీ, ప్రధాన కార్యదర్శి కంభంపాటి సందీప్, కోశాధికారి గౌరిశెట్టి రవితేజ, వనిత క్లబ్ అధ్యక్షురాలు చొల్లేటి లత, కోశాధికారి మల్యాల రాధికతో పాటు ఫైర్ సిబ్బంది పాల్గొన్నారు

## టీజీఈజేఏసీ ఆధ్వర్యంలో ఆర్డీవో ఆఫీస్ వద్ద నిరసన

కోదాడ, ఏప్రిల్ 17(మనం న్యూస్):టీజీఈజేఏసీ రాష్ట్ర, జిల్లా శాఖ పిలుపుమేరకు సూర్యాపేట జిల్లా కోదాడ మండల కేంద్రంలో ఆర్డీవో కార్యాలయం నందు శుక్రవారం ఆర్డీవోకు వినతి పత్రం అందజేసిన వివిధ ఉద్యోగ సంఘాలు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్రంలో ఉద్యోగ, ఉపాధ్యాయ పెన్షనర్స్, పిఆర్సి, డి ఏ ఆలస్యం చేయడం వివిధ సమస్యల పట్ల రాష్ట్ర ప్రభుత్వం అలసత్వాన్ని నిరసిస్తూ నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన వ్యక్తం చేసి అనంతరం ఆర్డీవో కి వినతి పత్రం అందజేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పెన్షనర్ ఉద్యోగుల సంఘం రాష్ట్ర నాయకులు రావెళ్ల సీతారామయ్య, మట్టపల్లి మహేష్, వెంకట్ నగేష్, విక్రమ్, రాజేష్, జగదీష్, శైలజ, సునీత, దుగ్యాల సతీష్, శ్వేత, పావని, రామిరెడ్డి, తీగల నరేష్, రవీంద్రబాబు, పులి వెంకటేశ్వర్లు, పద్మ, భ్రమరాంబ, ప్రవంతి తదితరులు పాల్గొన్నారు.



# మండే ఎండల్లో బయటకు రాకండి

## ప్రజలకు ఏఐటీఎఫ్ రాష్ట్ర కార్యాదక్షులు వినయ్ విజ్ఞప్తి

జహీరాబాద్ ఏప్రిల్ 17 న్యూస్: మండే ఎండల్లో ప్రజలు ఇళ్ళ నుంచి బయటకు రాకూడదని ఏఐటీఎఫ్ రాష్ట్ర కార్యాదక్షులు వినయ్ పవార్ విజ్ఞప్తి చేశారు. ఈనెల 19వ తేది నుండి వచ్చే నెల 31వ తేది ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 3 గంటల వరకు ఎవరూ కూడా బయటకు (ప్రత్యేకంగా బహిరంగ ప్రదేశాలకు) వెళ్లకూడదని ఆయన చెప్పారు. ఎందుకంటే ఉష్ణోగ్రత 45లీసి నుండి 55లీసిఈఈ వరకు పెరగవచ్చని వాతావరణ శాఖ తెలిపిందని ఆయన గుర్తు చేశారు. ఈ సమయంలో భూమి మీద నేరుగా 70 శాతం అతినీలలోహిత సూర్య కిరణాలు ప్రసరిస్తాయని, ఎవరి కైనా శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది లేదా అకస్మాత్తుగా అస్వస్థత కలిగితే వెంటనే సమీప డాక్టరును సంప్రదించాలని కోరారు. గాలి సరిగ్గా వచ్చేలా గదుల తలుపులు తెరిచి ఉంచండి. మొబైల్ వినియోగాన్ని తగ్గించండి, అధిక వేడి కారణంగా మొబైల్ పేలే ప్రమాదం ఉందని ఆయన తెలిపారు. జాగ్రత్తగా ఉండండి, ఈ సమాచారాన్ని ఇతరులకు తెలియజేయండని ఆయన పేర్కొన్నారు. పెరుగు, మజ్జిగ, నిమ్మ పండు రసం వంటి చల్లని పానీయాలను ఎక్కువగా తీసుకోవాలని నిపుణులు సూచిస్తున్నారని ఆయన చెప్పారు.

### పౌర రక్షణ విభాగం సూచనలివే.

పౌర రక్షణ విభాగం ప్రజలు నివాసితులకు వాతావరణ శాఖ పలు సూచనలు చేసిందని ఏఐటీఎఫ్ రాష్ట్ర కార్యాదక్షులు వినయ్ పవార్ తెలియజేశారు. రాబోయే రోజుల్లో ఉష్ణోగ్రతలు 47లీసి నుండి 55లీసి వరకు పెరుగుతాయని వాతావరణ శాఖ అంచనా వేసిందని ఆయన పేర్కొన్నారు. కొన్ని ప్రాంతాల్లో శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది కలిగించే వేడి గాలులు ఉండే అవకాశం ఉందని కాబట్టి ఆయా జాగ్రత్తలు తీసుకోవాలని ఆయన సూచించారు. ఆయా ఈ జాగ్రత్తలు తప్పనిసరిగా పాటించవలసిందిగా ఆయన చెప్పారు.

### కార్లలో ఉంచకూడని వస్తువులివే..

గ్యాస్ పదార్థాలు లైటర్లు, కార్బో నేటెడ్ పానీయాలు సుగంధ ద్రవ్యాలు, బ్యాటరీలు, గాలి ప్రసరణ కోసం కారు కిటికీలు కొద్దిగా తెరిచి ఉంచాలని కోరారు. కారు ఇంధన ట్యాంకును పూర్తిగా నింపరాదని ఆయన చెప్పారు. సాయంత్రం సమయంలో మాత్రమే కారులో ఇంధనం నింపాలని విజ్ఞప్తి చేశారు. ఉదయం ఈ సమయంలో కారులో ప్రయాణం చేయడం నివారించాలని ఆయన చెప్పారు. ప్రయాణ సమయంలో టైర్లలో అధిక గాలి కూడా నింపరాదని ఇతర జాగ్రత్తలు



తీసుకోవాలని కోరారు. తేళ్లు, పాముల వంటి చల్లని ప్రదేశాల కోసం ఇళ్లలోకి రావచ్చని, కాబట్టి జాగ్రత్తగా ఉండాలని ఎక్కువగా నీరు, ద్రవాలు తాగండని ఆయన పేర్కొన్నారు. గ్యాస్ సిలిండర్‌ను ఎండలో ఉంచవద్దని ఆయన చెప్పారు. విద్యుత్ మీటర్లపై అధిక లోడ్ వేయవద్దని ఆయన చెప్పారు. అవసరమైన గదుల్లో మాత్రమే ఎయిర్ కండిషనర్ ఉపయోగిచాలని ఆయన అన్నారు. ప్రతి 2--3 గంటలకు కనీసం 30 నిమిషాలు విశ్రాంతి తీసుకోవాలని ఆయన సూచించారు. బయట ఉష్ణోగ్రత 45--47లీసి ఉన్నప్పుడు, ఇంట్లో ఏసిని 24--25లీసీ వద్ద ఉంచవలెన ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 3 గంటల వరకు నేరుగా సూర్యకాంతిని తప్పించండని ఆయన పేర్కొన్నారు.

## పెండింగ్‌లో ఉన్న ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలి

చిలుకూరు ఏప్రిల్17(మనం న్యూస్):జాక్టో రాష్ట్ర శాఖ పిలుపు మేరకు భోజన విరామ సమయంలో తెలంగాణ ఎంప్లాయిస్,టీచర్స్,పెన్షనర్స్ జాక్ చిలుకూరు ఆధ్వర్యంలో చిలుకూరు మండల తహసిల్దార్ ధ్రువకుమార్ కి మెమోరాండం ఇవ్వడం జరిగింది. టీజీ జాక్ ప్రభుత్వానికి తమ ప్రధాన డిమాండ్లు అయిన జూన్ 2వ తేదీ నాటికి పిఆర్సి అమలుచేయాలని,రిటైర్ అయిన ఉద్యోగులకు పెండింగ్ బిల్స్ అన్ని క్లియర్ చేయాలని, ప్రకటిత ఈహెచ్ఎస్ తక్షణమే అమలు చేస్తూ ఉద్యోగులందరికీ హెల్త్ కార్డు జారీ చేయాలని, సిపిఎస్ రద్దు చేసి ఓపియస్ విధానం పునరుద్ధరించాలని,2004 సెప్టెంబర్ ఒకటి తేదీకి ముందు నియామకమైన ఉద్యోగులకు ఓపిఎస్ అమలు చేయాలని,పెండింగ్ బిల్లులతో పాటుగా పెండింగ్ డిఏలు విడుదల చేయాలని, గతంలో ప్రభుత్వం ఇచ్చిన హామీ ప్రకారం 61 సంవత్సరాలు నిండిన వీఆర్ఏల సమస్యలను పరిశీలించాలని,ఔట్సోర్సింగ్ ఉద్యోగులకు ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేసి ఉద్యోగ భద్రత కల్పించాలని, ఉద్యోగ ఉపాధ్యాయులకు సంబంధించిన సాధారణ బదిలీలు చేపట్టాలని,ఉద్యోగుల సమస్య పరిష్కారం కోసం ప్రత్యేక యాక్షన్ ప్లాన్ రూపొందించాలని వినతి పత్రం సమర్పించారు.ఈ కార్యక్రమంలో ఎస్ లింగయ్య ఎస్టియు ప్రెసిడెంట్ ,కె నాగేశ్వరరావు పిఆర్టియు ప్రెసిడెంట్,మైసయ్య యుటిఎఫ్ ప్రెసిడెంట్,పి నరసింహ రావు ,ఎస్టియు జనరల్ సెక్రెటరీ, బి సైదా పీఆర్టియు జనరల్ సెక్రెటరీ, శ్రీపాల్ రెడ్డి యుటిఎఫ్ జనరల్ సెక్రెటరీ,వి.నాగేశ్వరరావు ఎస్టియు స్టేట్ ఉపాధ్యాయులు,జి కిరణ్ పంచాయతీ సెక్రెటరీ ప్రెసిడెంట్ చిలుకూరు,హనుమంతరావు జిహెచ్ఎం,వై శ్రీనివాసరావు, జనార్ధన్,సుక్య,,రఘు ,రామాంజనేయులు ,వీరన్న నాయక్, శ్యాం సుందర్,సీతయ్య ఆర్ ఐ, కె వీరబాబు,జి రామారావు జ్యోతి,సారిక ,నరేష్ ,రామారావు మల్లేష్,మట్టయ్య, నర్సయ్య పాల్గొన్నారు



# పెండింగ్‌లో ఉన్న ఉద్యోగుల సమస్యలను పరిష్కరించండి

## న్యాయబద్ధమైన డిమాండ్లను వెంటనే అమలు చేయాలి

## తెలంగాణ ఉద్యోగుల జేఏసీ డిమాండు

### మధ్యాహ్న భోజన విరామ సమయంలో అధికారులకు వినతిపత్రాలు అంజేత

జహీరాబాద్ ఏప్రిల్ 17 మనం న్యూస్: ప్రభుత్వ ఉద్యోగుల సమస్యల పరిష్కారమే లక్ష్యంగా శుక్రవారంనాడు తెలంగాణ ఎంప్లాయిస్ టీచర్స్ అండ్ పెన్షనర్ల జాయింట్ యాక్షన్ కమిటీ (టీజీఈ జేఏసీ) పిలుపులో భాగంగా స్థానిక ఆర్డీఓ ధనావత్ దేవుజా తహశీల్దారు పి దశరథ్ లకు వేర్వేరుగా వినతిపత్రాలు అందించడం జరిగిందని జేఏసీ ప్రతినిధులు తెలిపారు.

ఉద్యోగుల డిమాండ్ల పరిష్కారమే లక్ష్యంగా

టీజీఈజేఏసీ ప్రకటించిన కార్యచరణలో భాగంగా శుక్రవారం మధ్యాహ్నం భోజన విరామ సమయంలో స్థానిక తహశీల్దారు కు వినతిపత్రం సమర్పించిన అనంతరం వారు మీడియా, పత్రిక ప్రతినిధులతో మాట్లాడుతూ రాష్ట్రంలో దీర్ఘకాలికంగా పెండింగ్‌లో ఉన్న ఉద్యోగుల సమస్యలను సత్వరం పరిష్కరించాలని



కోరారు. టీజీఈ జేఏసీ ఛైర్మన్ లచ్చిరెడ్డి , సెక్రటరీ జనరల్ వొడ్నాల రాజశేఖర్ ఆధ్వర్యంలో ప్రభుత్వ పెద్దల దృష్టికి తీసుకెళ్ళిన అనేక సమస్యలలో కొన్ని సమస్యలు పరిష్కారమైనప్పటికీ ఇంకా అనేక సమస్యలు, నేటికి పెండింగ్‌లోనే ఉన్నాయని అవేదన వ్యక్తం చేశారు. ఇదే విషయాన్ని వివిధ రూపాలలో సీఎస్, ప్రభుత్వ పెద్దల దృష్టికి తీసుకెళ్లడం జరుగుతుందని, పెండింగ్‌లో ఉన్న సమస్యలను పరిష్కరించాలని, న్యాయబద్ధమైన డిమాండ్లను వెంటనే అమలు చేయాలని వారు కోరారు. జూన్ 2వ తేదీ నాటికి ప్రభుత్వ ఉద్యోగులకు పీఆర్సీ ప్రకటించాలని తెలంగాణ ఎంప్లాయిస్ జాయింట్ యాక్షన్ కమిటీ మండల ప్రతినిధులు అన్నారు. ప్రభుత్వ ఉద్యోగుల సమస్యల పరిష్కారమే లక్ష్యంగా తమ కార్యాచరణ ఉంటుందన్నారు. 2026 జూన్ 2వ తేదీ నాటికి పీఆర్సీ అమలుతో పాటు పెండింగులో ఉన్న ఐదు డీఏలను విడుదల చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. రిటైర్డ్ ఉద్యోగులకు సంబంధించిన పెండింగ్ బిల్స్ అన్నీ క్లియర్ చేయాలని, అలాగే రిటైర్డ్ ఉద్యోగులతో పాటు ప్రభుత్వ ఉద్యోగులకు హెల్త్ కార్డులు జారీ చేసి, తక్షణమే అమలు చేయాలని ప్రభుత్వాన్ని అభ్యర్థించారు. సీపీఎస్ రద్దు చేసి, ఓపీఎస్ విధానంను పునరుద్ధరించాలని, కేంద్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు 2004 సెప్టెంబర్ 1వ తేదీకి ముందు నోటిఫికేషన్ వేసి తర్వాత నియామకమైన ఉద్యోగులకు వెంటనే ఓపీఎస్ విధానమును అమలు చేయాలని కోరారు. గతంలో ప్రభుత్వం ఇచ్చిన హామీ ప్రకారం 61 సంవత్సరాలు నిండిన వీఆర్ఏల వారసుల ఉద్యోగ నియామక సమస్యను సత్వరం పరిష్కరించాలని కోరారు. అలాగే ఔట్ సోర్సింగ్ ఉద్యోగులకు ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేసి ఉద్యోగ భద్రత కల్పించాలన్నారు. త్వరలో జనాభా లెక్కల కార్యక్రమం ఉన్నందున ఉద్యోగ, ఉపాధ్యాయులకు సంబంధించిన సాధారణ బదిలీలు చేపట్టాలన్నారు. ప్రభుత్వ ఉద్యోగుల సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించేందుకు ప్రత్యేక కార్యాచరణ ప్రణాళిక రూపొందించాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో తపస్ సంగారెడ్డి జిల్లా అధ్యక్షులు దత్తాత్రి రాష్ట్ర బాధ్యులు బస్వరాజ్ జహీరాబాద్ డివిజన్ అధ్యక్షులు శ్రీపాల్, మల్లయ్య స్వామి,విజయ్ కుమార్, చంద్రశేఖర్, రాజు నాయక్,రమేష్,ఉమేష్ అంజయ్య, ఎస్ జిటియూ నాయకులు దయాకర్ విశ్వనాథ్, షకీల్,రాజేంద్రప్రసాద్, జీపిఓ నాయకులు ఖాజా,బస్వరాజ్ తదితరులు పాల్గొన్నారు.



